చేవెళ్లలో కాసాని గెలుపు తథ్యం

ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

మియాపూర్ , ఏప్రిల్ 15 : చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యమని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేటి ప్రచార రథాలే.. వచ్చే నెలలో విజయ రథాలుగా మారతాయన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథాలను సోమవారం ఎమ్మెల్యే గాంధీ తన నివాసం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లో చేరి తమపై ప్రత్యర్థులుగా నిలబడుతున్న వారికి ఓటమి తప్పదన్నారు. చేవెళ్లలో రెండు సార్లు గులాబీ జెండాయే ఎగిరిందని, మూడోసారి తమదే విజయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేవెళ్ల విశేష అభివృద్ధి సాధించిందని, ఇంటింటికీ వెళ్లి ఈ విషయాన్ని తెలపా లని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాస్‌రావు, మాధవరం రంగారావు, శ్రీనివాస్ యాదవ్, భిక్షపతి, సంతోష్‌రావు, కాశీనాథ్, శ్రీనివాస్, రాజేశ్‌చంద్ర, జగన్ పాల్గొన్నారు.

- వివేకానందనగర్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో శ్రీమదర్మరేల్ మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 33వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
- ఎల్లమ్మ బండ కమలమ్మకాలనీలో నూతనంగా నిర్మించిన అభయ వీరాంజనేయ దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నాని, ప్రసాద్, శ్రీనివాస్, కాశీనాథ్, భాస్కర్, రాజు పటేల్, నాగభూషణం, రామస్వామి, జగదీశ్, పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పోరాడే
బీఆర్ఎస్‌నే గెలిపించండి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ నేతల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పక్కన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం పోరాడాలంటే మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, కాలనీలు బస్తీలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరుకున్నాయన్నారు. పదేండ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తే నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, అధికారులు ప్రణాళిక లోపంతోనే ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మారగానే మైనార్టీలకు రంజాన్ కానుకలు పోయాయని.. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు లాంటి పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.

అన్నదమ్ముల్లా పోరాడుతాం..

సమాజానికి సేవలందించి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే కూకట్‌పల్లి అభివృద్ధికి అన్నదమ్ముల్లా పోరాడతామని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేయరని పేర్కొన్నారు. అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, వాసుదేవరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధిని, పేదలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకులు, కార్యకర్తలను కోరారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం కూకట్‌పల్లి నేతలంతా సమిష్టిగా పనిచేయాలన్నారు. పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి.. ప్రస్తుత ప్రభుత్వ నాలుగు నెలల కాలంలో ప్రజలెదుర్కొంటున్న కష్టాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మండడి శ్రీనివాస్‌రావు, మహేశ్వరీశ్రీహరి, శిరీషాబాబూరావు, సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు శ్రవణ్‌కుమార్, బాబూరావు, డివిజన్ల అధ్యక్షులు ఎం.కృష్ణారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, అంబటి శ్రీనివాస్, శాకయ్య, ఇర్ఫాన్, సంతోష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సేవారత్న అవార్డులు అందజేత

పేట్ బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో దళిత సంఘాల ప్రతినిధులకు సేవారత్న అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సోమవారం సందర్భంగా పలువురు దళిత సంఘాల ప్రతినిధులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సేవారత్న అవార్డులను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given to General Public that our clients CHAVA NARENDRA S/o. RAMMOHAN RAO, Aged 35 years, Occ: Software engineer, THOTA DIVYA W/o. CHAVA NARENDRA, Aged 32 years, Occ: Software engineer, is intending to Purchase PLOT NO. 191,Admeasuring 267 Square Yards OR 223.21Square Meters in Sy No. 107, 108 (P), 109, 110, 111, 112, 113, 148, 149 & 157 (P) situated at SAI AISHWARYA RESIDENCY IN KHAJAGUDA (VILLAGE), SERLINGAMPALLY (MANDAL) UNDER GHMC CIRCLE,RANGAREDDY DISTRICT, TELANGANA STATE and bounded by NORTH: PLOT NO. 190, SOUTH: PLOT NO. 192, EAST: PLOT NO. 163, WEST: 40' WIDE ROAD from its lawful owners.
1) RAMESH THUMU, S/o. LATE RAMA KRISHNA RAO, REP BY ITS GPA HOLDER KUNTA VIJAYA LAKSHMI W/o. KUNTA VIDYA SAGAR, 2) KUNTA VIJAYA LAKSHMI W/o. KUNTA VIDYA SAGAR, and also paid token advance to them, Any person having or claiming any right, interest, claim,demand,or benefit whatsoever in respect of the scheduled property enumerated above by way of sale, exchange, mortgage,gift,trust,development rights, inheritance,bequests,possession,lease, license, tenancy, lispendens, lien, charge, maintenance,easement,or under any agreement or power of attorney whatsoever or otherwise howsoever,is hereby shall required to notify the same in writing with documentary proof thereof to the under signed at the address as mentioned below and also simultaneously shall notify to EMAIL as mentioned below, within 7 days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand,right or interests whatsoever in or over the schedule property adverse to the aforesaid OWNERS or the same has been waived for all intents and purposes and SALE SHALL BE COMPLETED.

Sd/- J. JAGAN
N. BHARGAVA NITHIN KUMAR
ADVOCATES
Flat No. 507 A BLOCK,
VIDYUT ARCADE APTS,
KOUSALYA COLONY, BACHUPALLY
NEAR VIKAS SCHOOL,
MALKAJGIRI MEDCHAL DISTRICT,
TELANGANA-500090.
EMAIL: NITHIN.IPC@GMAIL.COM
Cell:9247911245, 9948568999

శ్రీరామ నవమికి ఏర్పాట్లు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : చారిత్రాత్మక కూకట్‌పల్లి రామాలయంలో శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వాహకులకు సూచించారు. సోమవారం రామాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి.. పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండవేడిమిని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో తాగునీటిని అందుబాటులో ఉంచి కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు. వారి వెంట కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసీరావు తదితరులున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో..

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అర్చకుల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన

మాదాపూర్, ఏప్రిల్ 15: హఫీజ్‌పేట్ డివిజన్ ఇంద్రారెడ్డి ఆల్విన్‌కాలనీలో విశ్వేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి, షిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అర్చకులు, సిబ్బందికి వసతి గృహ సముదాయ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల దమ్మేంటో చూపిస్తాం..

మన ఓట్లు మనకే నినాదంతో ముందుకుపోదాం

బడుగులను అణగదొక్కేందుకు చేస్తున్న కాంగ్రెస్ కుట్రలపై బీసీ సంఘాలు భగ్గుమంటున్నాయి. కుల కుంపటిని రాజేస్తున్న ఆ ఆపార్టీ నేతలపై బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా బీసీలంతా ఏకతాటి పైకి రావాల్సిన ఆవశ్యకతను వారు తెలియజేస్తున్నారు. 'బీసీ అభ్యర్థిని ఎలా గెలిపిస్తారో చూస్తాం' అన్న కాంగ్రెస్ నేతల దురహంకార మాటలను సవాల్‌గా తీసుకుని బీసీల సత్తాను నిరూపించాల్సిన సమయం వచ్చిందంటున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో 6 స్థానాలను బీసీలకు కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించిన కేసీఆర్ గొప్పతనాన్ని బీసీ నేతలు కొనియాడుతున్నారు. చేవెళ్లలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుని బీసీల దమ్మేంటో చూపిస్తామని స్పష్టం చేస్తున్నారు. బీసీ వర్గాలను అవమానించేలా మాట్లాడితే నాలిక కోస్తామని హెచ్చరిస్తున్నారు. బడుగులను చులకన భావంతో చూస్తున్న కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చెబుతున్నారు. మన ఓటు మన బీసీ అభ్యర్థికి వేసుకుని గెలిపించుకుందామని పిలుపునిస్తున్నారు. జనాభాలో మెజార్టీగా ఉన్న బీసీల గొంతుక పార్లమెంటులో వినబడాలంటే బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఉండాల్సిన అవసరం ఉందంటున్నారు. - రంగారెడ్డి, ఏప్రిల్ 15(నమస్తే తెలంగాణ)

బీసీల ఓట్లు లేకుండా ఎలా గెలుస్తారో చూస్తాం..

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతాం. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతోకాలంగా కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు. బీసీలపై అహంకార పూరితంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు బీసీల ఓట్లు లేకుండా ఎలా గెలుస్తారో చూస్తాం. బడుగుబలహీన వర్గాల ప్రజలను చులకనగా చూస్తున్న రాజకీయ పార్టీలు, నేతలకు ఓటుతో తగిన బుద్ధి చెబుతాం.

– డి.గోపాల్, రామయ్యగూడ, వికారాబాద్

బీసీ నేతకు పట్టం కడుతాం..

ఎంపీ ఎన్నికల్లో బీసీవాదాన్ని పూర్తి స్థాయిలో వినిపిస్తాం. మాకు కావాల్సింది బీసీ నేతల గెలుపు. చేవెళ్ల స్థానం నుంచి పోటీ చేస్తున్న బీసీ నేత కాసానికి ఓటేసి కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తాం. బీసీలు రాజకీయంగా ఎదిగినప్పుడే అన్ని రంగాల్లో ప్రగతి చెందేందుకు అవకాశం ఉంటుంది. ఏదైమైనా బీసీలందరం ఏకమై కాసానిని గెలిపించుకుంటాం.

– రాజశేఖర్‌గౌడ్, వైస్ ఎంపీపీ కులకచర్ల మండలం

రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థికి మద్దతిద్దాం..

కాంగ్రెస్ నాయకులు బీసీలను అవహేళన చేయడం సరి కాదు. బీసీలు కనికరించకపోతే కాంగ్రెస్‌కు అధికారం దక్కేదా..? ఇంత అహంకారం పనికిరాదు. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ నాయకుల అసలు రూపం బయట పడుతున్నది. ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు. బీసీల సత్తా చూపాలి. బీసీలందరూ ఏకమై మన బీసీ అభ్యర్థికి భారీ విజయాన్ని అందిద్దాం. **– శ్రీనివాస్‌యాదవ్, మూలమాడ, నవాబుపేట**

కాసాని విజయం ఖాయం..

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉన్నది. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీ వాదాన్ని నిరూపిస్తాం. బీసీలను చిన్న చూపుచూస్తున్న పార్టీలకు కనువిప్పుకలిగేలా ఈ ఎన్నికల్లో కాసానిని గెలిపించుకుంటాం. బీసీల ఐక్యతగా అంటే ఎలా ఉంటుందో అందరికీ అర్థమయ్యేలా చేస్తాం.

– సందని రామకృష్ణ, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకుడు, ముజాహిద్‌పూర్, కులకచర్ల

మన ఓట్లు మనకే..

రాష్ట్రంలో 70 శాతం ఉన్న బీసీల సత్తా ఎంటో పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి. బీసీలను కించపరిచేలా మాట్లాడిన మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలంటే చేవెళ్ల పార్లమెంట్ బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే అది బీసీ ఎంపీలతోనే సాధ్యమవుతుంది.

– కంచర్ల శేఖర్, ఆర్కేపురం డివిజన్ వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి..

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటి పైకి రావాలి. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరుపున ముదిరాజ్ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం కల్పించడం సంతోషకరం. బీసీలకు దమ్ముంటే కాసానిని ఎంపీగా గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాల్‌కు మనమందరం ఏకమై ఓటు ద్వారా సమాధానం చెప్పాలి.

– ననాజీపురం లింగం, ముదిరాజ్ సంఘం షాబాద్ మండల అధ్యక్షుడు

కాసానిని గెలిపిద్దాం.. బీసీల గళం వినిపిద్దాం..

బీసీ గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. అగ్రవర్ణ రాజకీయ నాయకుల వక్రబుద్ధికి సమాధానం చెప్పే ఆయుధమైన ఓటు మన చేతిలోనే ఉన్నది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన బీసీల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీని అందిస్తాం. కాసాని గెలుపుతో మన బీసీల గొంతుక లోక్‌సభలో వినిపిస్తుంది.

– సి.తిరుపతి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు, యాలాల

బీసీకి టికెట్ ఇవ్వడం హర్షణీయం..

బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ ప్రకటించడం హర్షణీయం. బీసీలందరం సమష్టిగా కృషి చేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటాం. ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా ఉన్నప్పుడు బీసీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. జ్ఞానేశ్వర్ గెలుపు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గానికి ఎంతో అవసరం.

– విజయ్‌కుమార్, హైదర్‌గూడ

అహంకారులకు చెంపపెట్టు..

బీసీలంతా ఐక్యంగా ఉండి ఎన్నికల్లో వెనకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా నిలువాల్సిన అవసరం ఎంతో ఉన్నది. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి ఇచ్చి ఆ వర్గాలపై తన కున్న అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్, బీజేపీలు మాత్రం అందుకు భిన్నంగా అగ్రకులాలకు చెందిన వారికి టికెట్లు కేటాయించాయి. అందుకే కాసానిని గెలిపించుకోవాలి.

– అందె నర్సింహ

కాసాని గెలుపునకు కృషి చేయాలి..

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా సేవ చేసిన అనుభవం జ్ఞానేశ్వర్‌కు ఉన్నది. అత్యధికంగా ఉన్న బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై కాసానిని గెలిపించుకుంటాం.

– పి.కుమార్‌యాదవ్, బీసీ నేత, కుమ్మరిగూడ, షాబాద్ మండలం

ఓటుతో బీసీల సత్తా చాటుతాం..

చేవెళ్ల స్థానంలో బీసీ అభ్యర్థికి ఓటేసి బీసీల సత్తా చాటుతాం. కాసాని గతంలో 96 బీసీ కులాలను ఒక్క చోటుకి తెచ్చి ఐక్యవేదిక ఏర్పరిచారు. బీసీలను అవమాన పర్చేలా కాంగ్రెస్ పార్టీ దురహంకార మాటలు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. కాసానికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

– శ్రీనివాస్ గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం

రానున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నుంచి గెలిపించుకొని బీసీల ఐక్యతను చాటుతాం. బీసీలపై కొందరు నాయకుల వ్యాఖ్యలు అహంకారపూరితంగా ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేసి ఆరు ఎంపీ సీట్లు కేటాయించడం అభినందనీయం. బీసీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగినబుద్ధి చెబుతాం.

మారోజు రామాచారి, విశ్వకర్మ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఐక్యతే మరింత మందికి అవకాశమిస్తుంది..

వెనకబడిన వర్గాల ఐక్యతను చాటుకోవటం ద్వారా బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి. అప్పుడే భవిష్యత్‌లో మరింత మంది బీసీలకు అవకాశాలు వస్తాయి. కేవలం ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలను నమ్మి మోసపోకుండా బీసీలు ఐకమత్యంతో ముందుకెళ్లాలి.

– సత్యనారాయణ, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు

ఏకమై.. అహంకారాన్ని ఎదిరిస్తాం..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీసీల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసింది. కానీ, కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొన్ని రోజులకే ఆ పార్టీ నేతలు అహంకార ధోరణితో విర్రవీగుతున్నారు. బీసీలను తక్కువ చేస్తూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు. చేవెళ్లలో బీసీ అభ్యర్థికి ఓటేసి కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెబుతాం.

– శ్రీనివాస్‌గౌడ్, అత్తాపూర్

చెరువులను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : చెరువులను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని, చెరువుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, పారిశుధ్య విభాగాలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జోన్ పరిధిలోని చెరువుల ఆక్రమణలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల పరిసరాల్లో చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ చిన్నారెడ్డి, తాసీల్దార్ విజయ్‌కుమార్, సీపీ ఉమాదేవి, డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : కౌన్సిలర్

దుండిగల్, ఏప్రిల్ 15 : ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కౌన్సిలర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరగాకౌన్సిలర్ సానుకూలంగా స్పందించారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించాలని జీఎంకు వినతి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : కేపీహెచ్‌బీ కాలనీ 1, 2వ ఫేజ్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి జలమండలి జీఎం ప్రభాకర్‌రావుకు వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సోమవారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో పదిరోజులుగా తాగునీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నీటి విడుదల సమాయాన్ని పెంచాలని, ఎక్కువ ప్రెషర్‌తో నీటిని వదలాలని, సమయపాలన పాటించాలని కోరారు. అసోసియేషన్ కార్యదర్శి ఈద లక్ష్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సాంబయ్య, నర్సింహారెడ్డి తదితరులున్నారు.

ఆలయ స్థలం కబ్జా చేస్తే ఊరుకోం..

అల్లాపూర్,ఏప్రిల్15 : ఆలయ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకోబోమని జనప్రియానగర్ బస్తీవాసులు హెచ్చరించారు. సోమవారం జనప్రియానగర్ ఆలయ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణం చేపడుతుండగా పలువురు అడ్డుకున్నారు. అనంతరం బస్తీ వాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్యాంకర్స్ కాలనీలోని సర్వేనంబర్ 1007 లో 360 ఎకరాల స్థలానికి సంబంధించి దాదాపు 3,600 గజాల స్థలంపైన వివాదం నెలకొందన్నారు. దీనిపైన పర్వత్ నగర్ బ్యాంకర్స్ కాలనీకి చెందిన ఓవర్ లాపింగ్ భూమిని కొందరు ఆక్రమించి భారీ షెడ్డు నిర్మించారు. ఇంతటితో ఆగకుండా సదరు కబ్జాదారులు జనప్రియానగర్ గుడికి సంబంధించిన స్థలాన్ని సైతం కబ్జాచేసి ప్రహరీ నిర్మించేందుకు యత్నిస్తుండటంతో తాము అడ్డుకున్నట్లు తెలిపారు. అధికారులు సైతం పట్టనట్టు వ్యహరిస్తున్నారని ఆరోపించారు. గుడి స్థలాన్ని గుడికే వదలాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. స్థానికులు ఆదిరెడ్డి,సుంకన్న, శ్రీనివాస్, మస్తాన్‌రెడ్డి, కనకయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్,

దుండిగల్, ఏప్రిల్ 15 : బాచుపల్లి కౌసల్య కాలనీలో కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర నవగ్రహ విగ్రహప్రాణ ప్రతిష్ఠాపన మహా కుంభాభిషేక కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

- డీ.పోచంపల్లిలో చిత్తారమ్మదేవి జాతరలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు.

బీరప్పస్వామి కామారతి కల్యాణం.. పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల డివిజన్ బీరప్పనగర్‌లో బీరప్పస్వామి కామారతి కల్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం..

దుండిగల్, ఏప్రిల్ 15: వివాహిత అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైంది. సూరారం పోలీసులు, వివాహిత భర్త తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని భీమవరానికి చెందిన క్రాంతికుమార్, ప్రగతి(24) దంపతులు ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి సూరారం డివిజన్ న్యూ శివాలయనగర్‌లో ఉంటున్నారు. క్రాంతికుమార్ కూలీ. ప్రగతి గృహిణి. ప్రగతి భీమవరం వెళ్లేందుకు సూరారంలోని రెయిన్‌బో ట్రావెల్స్‌లో టికెట్ బుక్ చేసుకుంది. ఈనెల 12న రాత్రి 9.30 గంటలకు క్రాంతికుమార్ ఆమెను బస్సు ఎక్కించాడు. అయితే మరుసటి రోజు(13న) ఉదయం క్రాంతికుమార్ ఫోన్ చేయగా.. ఆమె మాట్లాడలేదు. మరోసారి ఫోన్‌చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది.ఆందోళనకు గురైన అతడు ట్రావెల్ ఏజెంట్‌ను కలిసి ఆరా తీశాడు. ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సుబ్బుయాదవ్ అనే వ్యక్తి ఆమెకు టికెట్ బుక్ చేశాడని, అతడిని విచారిస్తే వివరాలు తెలుస్తాయంటూ పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.